

కానిస్టేబుల్ రాతపరీక్షకు ఏర్పాట్లు

విజయవాడస్పోర్ట్స్: ఏపీఎస్ఎల్‌పీఆర్‌బీ ఈ నెల 22న నిర్వహించే రాత పరీక్ష ప్రశాంత వాతావరణంలో జరిగేలా ఏర్పాటుచేసినట్లు అడ్మిన్ డీసీపీ మోకా సత్తిబాబు తెలిపారు.



అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్

తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలు చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు.

-8లో▸



పాడి గేదెల పంపిణీకి శ్రీకారం

కంకిపాడు: డీఆర్‌డీఏ ద్వారా డ్వాక్రా సభ్యులకు పాడి గేదెల పంపిణీని కంకిపాడు మార్కెట్ యార్డులో గురువారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు లాంఛనంగా ప్రారంభించారు.

న్యూస్‌రీల్

అండర్-14 రాష్ట్ర క్రికెట్ జట్టులో విజయవాడ క్రీడాకారులు

విజయవాడ స్పోర్ట్స్: దక్షిణ భారత అండర్-14 బాలుర క్రికెట్ పోటీలకు ప్రాతినిధ్యం వహించే ఏపీ జట్టుకు విజయవాడ క్రీడాకారులు జి.సాయివిఘ్నేష్, ఎస్.రాజేష్, టి.హర్షసాయి సాత్విక్ ఎంపికయ్యారని కృష్ణా క్రికెట్ అసోసియేషన్ అడహాక్ కమిటీ చైర్మన్ టి.త్రినాథరాజు, కన్వీనర్ ఎం.రవిశంకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల రాష్ట్ర జట్టు ఎంపికకు పోటీలు నిర్వహించగా వీరు ప్రతిభ చూపి జట్టులో స్థానం దక్కించుకున్నారని పేర్కొన్నారు. ఈ నెల 23 నుంచి కేరళలో జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

నేడు కబడ్డీ జిల్లా జట్ల ఎంపిక

విజయవాడ స్పోర్ట్స్: రాష్ట్ర స్థాయి సీనియర్ స్త్రీ, పురుషుల కబడ్డీ పోటీలకు ప్రాతినిధ్యం వహించే ఉమ్మడి కృష్ణా జిల్లా జట్లను విజయవాడలోని ఆంధ్ర లయోల కాలేజీ మైదానంలో ఈ నెల 20వ తేదీ శుక్రవారం ఎంపిక చేస్తున్నట్లు 'కృష్ణా' కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి సత్తా యోనారాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు క్రీడాకారుల ఎంపిక పోటీలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనే పురుషులు 85 కేజీల లోపు, మహిళలు 75 కేజీల లోపు బరువు ఉండాలని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 27 నుంచి అనకాపల్లిలోని అంకుపాలెంలో జరిగే 70వ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని, వివరాలకు 96409 36777లో సంప్రదించాలని సూచించారు.

భక్తులందరికీ అన్నప్రసాదం

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ దర్శనానికి వచ్చే భక్తులందరికీ అన్న ప్రసాదం అందేలా చర్యలు తీసుకోవాలని దుర్గగుడి ఈవో భ్రమరాంబ ఆదేశాలు జారీ చేశారు. అన్నదానం విభాగం అధికారులతో దుర్గగుడిలో గురువారం ఈవో భ్రమరాంబ సమీక్షించారు. రోజుకు ఎంత మందికి అన్నదానం చేస్తున్నామనే దానిపై రికార్డు పూర్వకంగా వివరాలు ఉండాలన్నారు. అన్న ప్రసాదం స్వీకరించే భక్తుల వివరాలతో పాటు వారి ఫోన్ నెంబర్‌ను నమోదు చేయాలని సూచించారు. దేవస్థానంలో శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది అన్న ప్రసాదం స్వీకరిస్తే వారి వివరాలను నమోదు చేసుకోవడంతో పాటు ఎప్పటికప్పుడు తనకు తెలియజేయాలని చెప్పారు. దేవస్థాన అధికారులకు అన్నదానం నుంచి భోజనం పంపాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పారు. భక్తుల విరాళాలతో జరిగే అన్నదానంపై అవినీతి ఆరోపణలు రాకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు.

మిస్సింగ్ మొబైల్ ట్రాకింగ్ సేవలు వినియోగించుకోండి

కృష్ణా జిల్లా ఎస్పీ జాషువా

చిలకలపూడి(మచిలీపట్నం): పలు కారణాలతో మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితులు మిస్సింగ్ మొబైల్ ట్రాకింగ్ సేవలను వినియోగించుకోవాలని కృష్ణా ఎస్పీ జాషువా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేశామని, 9490617573 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా ఫోన్ పోయినట్లు మెసేజ్ పంపాలని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

క్రీడాశాఖ ప్రతిష్టకు భంగం కలిగిస్తే సహించం

శాప్ ఎండీ ప్రభాకరరెడ్డి

విజయవాడ స్పోర్ట్స్: నిరాధారమైన ఆరోపణలతో ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ(శాప్)పై అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదని, అలాంటి వార్తా సంస్థలపై న్యాయపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని శాప్ వీసీ, ఎండీ డాక్టర్ ఎస్.ప్రభాకరరెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర క్రీడా శాఖ ప్రతిష్టకు భంగం కలిగించేలా పత్రికల్లో (సాక్షి కాదు) ప్రచురించిన వార్తలను ఆయన ఖండించారు. కార్యాలయంలోని మహిళా ఉద్యోగులను అధికారులు లైంగికంగా వేధిస్తున్నారంటూ వెలువడిన వార్తలో వాస్తవం లేదన్నారు. ఆకాశ రామన్న ఉత్తరాలతో క్రీడాశాఖపై నిందలు మోపుతూ వార్తలు ప్రచురించడం ఏ మాత్రం తగదన్నారు. శాప్ కార్యాలయంలో గతంలో అవినీతి అక్రమాలపై ప్రస్తుతం విచారణ జరుగుతోందని గుర్తు చేశారు. దీనిని పక్కదారి పట్టించేందుకు కార్యాలయంలోని అవినీతి అధికారులకు క్రీడా సంఘం ముసుగులో ఉన్న ఓ వ్యక్తి కుమ్మక్కై ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. దీనిలో భాగంగానే ఈ అసత్య ప్రచారాలకు ఒడిగట్టారని వెల్లడించారు. గతంలోనూ కబడ్డీ జట్ల ఎంపికను సదరు క్రీడా సంఘం నాయకుడు పిచ్చి ఆరోపణలతో తన స్వలాభం కోసం పక్కదారి పట్టించేందుకు ఇదే మీడియా సంస్థను వాడుకున్నారని గుర్తు చేశారు. నిజానిజాలు పరిశీలించుకోకుండా వార్తలను ప్రచురించి తమ శాఖ ప్రతిష్టకు భంగం కలిగించిన సదరు మీడియా సంస్థ వెంటనే క్షమాపణ చెప్పాలని, లేదంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఇష్టంగా గోరుముద్ద

- సంక్రాంతి సెలవులు ముగియడంతో కొత్త మెనూ అమలు
- ఉమ్మడి కృష్ణాలో 2,375 పాఠశాలల్లో 2,43,799 మంది విద్యార్థులు
- ఎన్టీఆర్ జిల్లాలో 921 పాఠశాలల్లో 1.12 లక్షల విద్యార్థులు
- పోషక విలువలతో ఆహారం
- చదువుపై దృష్టి సారించే అవకాశం



మధ్యాహ్న భోజనం కోసం క్యూలో విద్యార్థులు(ఇన్‌సెట్) మెనూ ప్రకారం భోజనం

లబ్బీపేట(విజయవాడతూర్పు): విద్యార్థులకు పోషక విలువలతో కూడిన 'గోరుముద్ద'ను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అందిస్తోంది. విద్యార్థుల అభ్యున్నతికి పెద్ద పీట వేస్తూ పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉండి, చదువులో రాణిస్తారనే ఉద్దేశంతో ప్రభుత్వం కొత్త మెనూతో గోరుముద్దను అమలుచేస్తోంది.

ఈ నెల 12 నుంచి అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు సరికొత్త మెనూతో రుచికర పౌష్టికాహారం అందజేయాలని ఉన్నతాధికారులు ఆదేశించగా, సంక్రాంతి సెలవులు కావడంతో గురువారం నుంచి అమలుచేస్తున్నారు.

కొత్త మెనూ ఇదే

సోమవారం: హాట్ పొంగల్, ఉడికించిన గుడ్డు/కూరగాయల పలావ్‌తో గుడ్డుకూర, వేరుశనగ చిక్కి

మంగళ: చింతపండు పులిహోర, దొండకాయ పచ్చడి, ఉడికించిన గుడ్డు

బుధ: కూరగాయల అన్నం, బంగాళదుంప కుర్మా, ఉడికించిన గుడ్డు, వేరుశనగచిక్కి

గురు: నిమ్మకాయతో చేసిన పులిహోర/సాంబార్ బాత్, టమాటా చెట్నీ, ఉడికించిన గుడ్డు

శుక్ర: అన్నం, ఆకుకూర పప్పు, ఉడికించిన గుడ్డు, వేరుశనగ చిక్కి

శని: ఆకుకూర అన్నం, పప్పుచారు

ఎన్టీఆర్ జిల్లాలోని 921 పాఠశాలల్లో..

ఉమ్మడి కృష్ణాలో 2,375 పాఠశాలల్లో 2,43,799 మంది విద్యార్థులకు కొత్త మెనూ అమలవుతోంది. ఎన్టీఆర్ జిల్లాలో 921 పాఠశాలలు ఉన్నాయి. వాటిలో 536 మండల ప్రజాపరిషత్ పాఠశాలలు, 117 అప్పర్ ప్రైమరీ పాఠశాలలు, జెడ్పీ పాఠశాలలు 114, ఎయిడెడ్ ఎలిమెంటరీ స్కూల్స్ 20, అప్పర్ ప్రైమరీ 13, ఉన్నత పాఠశాలలు 19 ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో 1.12 లక్షల మంది విద్యార్థులు ఉన్నారు.

విద్యార్థులకు ఇష్టమైన వంటకాలే..

జగనన్న గోరుముద్ద మధ్యాహ్న భోజన పథకంపై పిల్లల నుంచి ఎప్పటికప్పుడు విద్యాశాఖ ఫీడ్‌బ్యాక్ తీసుకుంటోంది. పెడుతున్న వంటకాల్లో ఇష్టంగా తింటున్నవి ఏవీ, ఇష్టపడనివి ఏమైనా ఉన్నాయా అనే అంశాలను ఎప్పటికప్పుడు సేకరిస్తున్నారు. విద్యార్థులు ఇష్టంగా తింటున్న వంటకాలను మెనూలో చేర్చి, ఇష్టపడని వాటిని తొలగిస్తున్నారు. సాంబార్‌బాత్‌ను మన ప్రాంత పిల్లలు ఇష్ట పడటం లేదని తెలిసి, దాని స్థానంలో నిమ్మకాయ పులిహోర చేర్చారు. పిల్లల్లో కార్బోహైడ్రేట్లను, ప్రొటీన్లు, విటమిన్లు సమతూకంగా అందిస్తున్నారు.

ఇష్టంగా తినేవాటితో మెనూ



పిల్లలకు అవసరమైన పోషక విలువలు అందించడం, వారు ఇష్టంగా తినే ఆహారాన్ని జగనన్న గోరు ముద్దు మెనూలో చేరుస్తున్నాం. పిల్లల నుంచి ఎప్పటికప్పుడు ఫీడ్‌బ్యాక్ స్వీకరిస్తూ మార్పులు చేస్తున్నారు. మంగళ, గురువారాల్లో మెనూలో మార్పులు చేస్తున్నాం. విద్యార్థులకు ఉన్నత విలువలతో కూడిన విద్యాబోధన చేస్తూనే, పోషకాలు కలిగిన ఆహారాన్ని అందించడమే లక్ష్యంగా జగనన్న గోరుముద్ద అమలు చేస్తున్నాం.

–సీవీ రేణుక, జిల్లా విద్యాశాఖాధికారి

వేమన పద్యాలతో సామాజిక చైతన్యం

యోగి వేమన జయంతిలో అధికార భాషా సంఘం అధ్యక్షుడు విజయబాబు



మాట్లాడుతున్న విజయబాబు, చిత్రంలో కలెక్టర్ ఢిల్లీరావు తదితరులు

మధురానగర్(విజయవాడసెంట్రల్): వేమన పద్యాలు సామాజిక చైతన్యానికి నిదర్శనమని సమాజంలోని సమస్యలను విభిన్న కోణాల్లో దర్శించి పద్యాల రూపంలో ప్రజలకు అందించిన మహాకవి యోగి వేమన అని అధికార భాషా సంఘం అధ్యక్షుడు విజయబాబు కొనియాడారు. మాచవరంలోని ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం రాష్ట్ర అధికార భాషా సంఘం ఆధ్వర్యాన ప్రజాకవి యోగివేమన జయంతి వేడుకలు జరిగాయి. ముఖ్యఅతిథి విజయబాబు, కలెక్టర్ ఢిల్లీరావుతో కలిసి వేమన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవతా ధర్మం, సర్వ మానవ సమానత్వం, నైతిక విలువలు, మూఢ నమ్మకాలు, సంఘ సంస్కరణలను తన పద్యాల్లో పొందుపరచిన మహాకవి యోగి వేమన అన్నారు. ప్రముఖ పాత్రికేయుడు నార్ల వెంకటేశ్వరరావుతో యోగి వేమన జీవిత చరిత్రను రాయించి కేంద్ర సాహిత్య అకాడమీ 14 భాషల్లో అనువదింపజేసిందని తెలిపారు. ఆంగ్ల, ఐరోపా భాషలన్నిటిలో వేమన పద్యాలను అనుదించారని చెప్పారు. కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ వేమన పద్యాల్లో సారాంశాన్ని తెలుసుకోవాలన్నారు.

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): సామాన్యులకు అర్థమయ్యేవిధంగా ప్రజా కవి యోగి వేమన పద్యాలు రాశారని కలెక్టర్ ఢిల్లీరావు అన్నారు. యోగి వేమన జయంతి పురస్కరించుకుని గురువారం కలెక్టర్ ఢిల్లీరావు తన కార్యాలయంలో వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేమన రచించిన ఒక్కో పద్యం ఒక్కొక్క సందేశాన్ని ఇస్తుందన్నారు.

వేమన శతకాల పోటీలకు రూ. 20 వేలు అందజేత

విద్యార్థులకు వేమన శతకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసేందుకు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు స్వయంగా రూ.20 వేలను కళాశాలకు అందజేశారు. అనంతరం విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి, ఏపీ ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.వి. కృష్ణంరాజు, అధికార భాషా సంఘం సభ్యుడు రామచంద్రారెడ్డి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

షూటింగ్‌బాల్ జిల్లా జట్ల ఎంపిక

విజయవాడ స్పోర్ట్స్: ఏపీ క్రీడా ప్రాధికారసంస్థ (శాప్) లీగ్ రాష్ట్ర స్థాయి షూటింగ్‌బాల్ అండర్-21, అండర్-17 పోటీలకు ప్రాతినిధ్యం వహించే ఉమ్మడి కృష్ణా జిల్లా జట్లను ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలో గురువారం ఎంపిక చేసినట్లు కృష్ణా షూటింగ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి ఎం.కిషోర్‌బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ ఎస్.ఎ.అజీజ్, శాప్ కోచ్‌ల పర్యవేక్షణలో ఎంపిక పోటీలు జరిగాయని పేర్కొన్నారు. ప్రతిభ చూపిన క్రీడాకారులను జిల్లా జట్లకు ఎంపిక చేశామని తెలిపారు. అండర్-21 జట్టు ఈ నెల 21న విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో, అండర్-17 జట్టు బాపట్ల జిల్లా పిట్టలవారిపాలెంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటుందని వివరించారు.



షూటింగ్‌బాల్ ఉమ్మడి కృష్ణా జిల్లా జట్లకు ఎంపికైన క్రీడాకారులు

ఉమా ఎత్తు.. చిత్తు..

- టీడీపీ కార్యాలయం పేరుతో భూకబ్జాకు యత్నం
- శేషారత్నం కుటుంబంలో చిచ్చుపెట్టిన ఉమా
- న్యాయం కోసం కలెక్టర్‌ను ఆశ్రయించిన వైనం
- నిబంధనల ప్రకారం స్థలాన్ని అప్పగించిన అధికారులు
- రోడ్డుపై డ్రామాతో రాద్ధాంతానికి ఉమా యత్నం



గొల్లపూడిలో శేషారత్నం స్థలం వద్ద టీడీపీ కార్యాలయంలోని బల్లలను ట్రాక్టర్‌లో ఎక్కిస్తున్న పంచాయతీ సిబ్బంది

సాక్షి ప్రతినిధి, విజయవాడ: టీడీపీ సీనియర్ నేత దేవినేని ఉమామహేశ్వరరావు వేసిన రాజకీయ ఎత్తు.. చిత్తైంది. మైలవరం నియోజకవర్గంలో కోల్పోతున్న పట్టును కాపాడుకొనేందుకు ఉమా చేసిన పన్నాగం బెడిసి కొట్టింది. ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాల పేరుతో రాజకీయ ఉనికి చాటుకొనేందుకు ఆయన దిగజారుడు రాజకీయాలకు పాల్పడ్డారు. దీనికి తోటి టీడీపీ నేత కుటుంబంలోనే విభేదాలను సృష్టించి తనకు అనుకూలంగా మలచుకొనేందుకు కుయుక్తులు పన్నారు. అయితే గొల్లపూడి గ్రామానికి చెందిన బాధితురాలు శేషారత్నానికి పోలీసులు, రెవెన్యూ అధికారులు అండగా నిలవడంతో ఆ స్థలం నుంచి టీడీపీ కార్యాలయాన్ని ఖాళీ చేయించారు.

కుటుంబంలో చిచ్చు...

గొల్లపూడిలో స్థల యజమాని శేషారత్నం (టీడీపీ) తన కుమారుడికి గిఫ్ట్ డీడ్‌గా ఆ స్థలాన్ని ఇస్తే , దాన్ని టీడీపీ కార్యాలయానికి వాడుకొంటున్నారు. అయితే కరోనా అనంతర ఆర్థిక, ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్న ఆమె కొంతకాలం క్రితం తన గిఫ్ట్ డీడ్‌ను రద్దు చేసుకొంది. తన పోషణను కుమారులు పట్టించుకోక పోవడంతో గత్యంతరం లేని పరిస్థితిలో ఆమె ఈ నిర్ణయం తీసుకొంది. ఈ ఆస్తిపై వాస్తవ హక్కుదారైన ఆమె కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించింది. అన్ని అంశాలు పరిశీలించి సక్రమంగా ఉండటంతో ఆమె అభ్యర్థనను రెవెన్యూ అధికారులు ఆమోదించారు. ఈ వ్యవహారం పరిష్కారమైందని భావించారు.

దేవినేని ఉమా కుయుక్తి

గొల్లపూడిలోని ఆ స్థలంపై కన్నేసిన ఉమా దీన్ని అడ్డుకునేందుకు యత్నించడం కలకలం సృష్టించింది. ఇటీవల ఎంపీ కేశినేనినాని తదితరులు దేవినేని ఉమాకు వ్యతిరేకంగా నియోజక వర్గంలో పావులు కదుపుతున్నారు. వచ్చే ఎన్నికల్లో ఉమాకు టిక్కెట్ ఇవ్వకూడదనే డిమాండ్ టీడీపీ తమ్ముళ్లలో బలంగా వినిపిస్తోంది. దీనిపై ఆందోళన చెందిన దేవినేని ఉమా పార్టీ కార్యాలయ అంశాన్ని తనకు రాజకీయ అస్త్రంగా వాడుకొనేందుకు ప్రయత్నించారు. విలువైన స్థలాన్ని పార్టీ కార్యాలయం పేరుతో తన గుప్పెట్లో పెట్టుకోవాలన్నది ఆయన పన్నాగం. అందుకే పార్టీ కార్యాలయాన్ని ఖాళీ చేసేది లేదని, లీజు ఉందని, అవాస్తవ వాదనలతో రాద్ధాంతం చేశారు. స్థల యజమాని శేషారత్నం, ఆమె కుమార్తె అనురాధ ప్రాధేయపడినా ఉమా పట్టించుకోలేదు. ఆమె తనకు న్యాయం చేయాలని రెవెన్యూ పోలీస్ అధికారులను కోరారు. అప్పటికే కలెక్టర్ ఇచ్చిన ఉత్తర్వులు స్పష్టంగా ఉండటంతో అధికారులు ఆమెకు అండగా నిలిచారు. అక్కడ ఉన్న టీడీపీ కార్యాలయాన్ని తొలగించి స్థలాన్ని ఆమెకు అప్పగించారు.

టీడీపీకి ఏమైనా రాసిచ్చామా.. శేషారత్నం



భవానీపురం(విజయవాడపశ్చిమ): టీడీపీకి అంకితమైన కుటుంబం మాదని.. అయితే స్థలాన్ని ఆ పార్టీకి రాసివ్వలేదని గురువారం బాధితురాలు శేషారత్నం తెలిపారు. మా దొడ్లో కుటుంబం విషయాలు మాట్లాడుకుంటుంటే అల్లరి చేయాల్సిన అవసరం ఏమొచ్చింది? అది మా తల్లీ కొడుకుల సమస్య. ఇంటిని పార్టీ ఆఫీస్‌కు రాసిచ్చామా? మా అబ్బాయి అద్దె ఇంట్లో ఉంటున్నాడని పేర్కొన్నారు. మీరు ఎక్కడి నుంచో వచ్చి ఇక్కడ ఇల్లు కట్టుకుంటే.. మేం ప్రశ్నించామా? అన్నారు. టీడీపీతో ఎంత నష్ట పోయామో చంద్రబాబును అడిగే సత్తా ఉందని, ఎందుకంటే పార్టీ కోసం మా కుటుంబం ఎంతో త్యాగం చేసిన సంగతి అందరికీ తెలుసన్నారు. మీలా దొంగ రాజకీయాలు చేయబోమని ఉమాపై ధ్వజమెత్తారు. నా ఆస్తిని కొడుకు ఆగం చేస్తూ ఆస్తులను అమ్మేస్తూ మిగిలిన పిల్లలకు ఏమీ మిగల్చక పోతుండటంతో తల్లిగా చూస్తూ ఊరుకోలేక ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించానని శేషారత్నం చెప్పారు. ఆయన నా ఆలోచనను అర్థం చేసుకుని, నా కొడుక్కి హితబోధ చేసి పంపారని ఆమె చెప్పారు. కలెక్టర్ ఆదేశాల మేరకు వచ్చిన తహసీల్దార్, పోలీసులపై నిందలు వేయడం సరి కాదని హితవు పలికారు. ఉమా.. మీ మూలంగా కాదా మా కుటుంబం ఇలా అయ్యింది? అయినా నా ఇంటి ముందు ధర్నా చేయడమేంటి? టీడీపీలో ఎవరు ఎంతెంత సంపాదించారో చెప్పమంటావా? అన్నారు. ఓపిక ఉన్నన్నాళ్లూ నా స్థలం పార్టీ ఆఫీస్‌కు ఇచ్చా. ఇప్పుడు ఉమాను పది సెంట్ల స్థలం కొనుగోలు చేసి దానిలో పార్టీ ఆఫీస్ పెట్టమనండి.

స్థల కబ్జాకు యత్నం..: అనురాధ



ప్రతి విషయంలోనూ నేనున్నానంటూ ఉమా తల దూరుస్తున్నాడని శేషారత్నం కుమార్తె అనురాధ మీడియాతో చెప్పారు. మా అమ్మ ఆస్తిని టీడీపీకి ఇవ్వలేదని స్పష్టం చేశారు. మా స్థలాన్ని కబ్జా చేయడానికి ఉమా యత్నిస్తున్నాడని చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానన్నారు. మా కుటుంబంలో ఎవరికి ఏ హాని జరిగినా దానికి ఉమానే బాధ్యుడని, భవానీపురం పీఎస్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు ఆమె చెప్పారు.

అగ్రస్థానంలో ఐఓసీ



మాట్లాడుతున్న ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనిల్‌కుమార్, చిత్రంలో చీఫ్ జనరల్ మేనేజర్ వి.వెట్రిసెల్వ కుమార్ తదితరులు



మాక్ డ్రిల్‌లో భాగంగా మంటలార్పే ప్రక్రియలో భద్రతా సిబ్బంది

- ఆ సంస్థ తెలుగు రాష్ట్రాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనిల్‌కుమార్
- రిటైల్ అవుట్‌లెట్ల సామర్థ్యంపై కొండపల్లిలో సమావేశం

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ 1570 రిటైల్ అవుట్‌లెట్లతో మార్కెట్‌లో అగ్రస్థానంలో నిలిచిందని ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఐఓసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి.అనిల్‌కుమార్ అన్నారు. రిటైల్ ఔట్‌లెట్లను సోలరైజ్ చేస్తున్న సందర్భంగా వాటి సామర్థ్యం తెలియజేసేందుకు గురువారం ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని కొండపల్లి ఐఓసీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో 473 రిటైల్ అవుట్ లెట్లను సోలరైజ్ చేసిందన్నారు. వీటి వ్యవస్థాపక సామర్థ్యం 2,700 కిలోవాట్లన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ-మొబిలిటీ ధోరణికి అనుగుణంగా 138 ఈవీ చార్జింగ్ స్టేషన్‌లు ఏర్పాటు చేశామని, 64 సీఎన్‌జీ స్టేషన్‌లు ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. రాష్ట్రంలో ఎల్‌పీజీ వినియోగదారులు 5.5 కోట్లు ఉంటే అందులో ఇండేన్ వినియోగదారులు 51.5 లక్షలు ఉన్నారన్నారు. పెట్రోల్ 34.2 శాతం, డీజిల్ 40 శాతం వాటా సొంతం చేసుకున్నారు. కొండపల్లి అవుట్‌లెట్ ప్లాంటులో పెట్రోల్ డీజిల్ సామర్థ్యం 1.50 లక్షల కిలో లీటర్ల సామర్థ్యంతో 1200 ట్రక్కుల ద్వారా వివిధ అవుట్‌లెట్లకు నిత్యం సరఫరా చేస్తున్నామన్నారు. 5 కేజీల సిలిండర్‌లు ప్రవేశపెట్టినట్లు తెలిపారు.

భద్రతా ప్రమాణాలపై మాక్ డ్రిల్..

సంస్థలోని ఆయిల్ ట్యాంక్‌లకు ప్రమాదం సంభవించిన సమయంలో భద్రతా చర్యలపై మాక్ డ్రిల్ నిర్వహించారు. ట్యాంక్‌లకు అగ్నిప్రమాదం సంభవించిన సమయంలో సైరన్ మోగగానే ఫైర్ సేఫ్టీ సిబ్బంది వాటర్ ట్యాంకులపై ఫోమ్ విడుదల చేయడం, అదనపు అగ్నిమాపక దళ వాహనాలు అక్కడకు చేరి వారు కూడా మంటలు అదుపుచేయడం, ప్రమాదంలో గాయపడిన వారిని వైద్య సిబ్బంది అంబులెన్స్ ద్వారా వైద్య చికిత్స అందించడం, పక్కన ఉన్న ట్యాంకులకు నిప్పు అంటుకోకుండా స్ప్రింక్లర్‌ల ద్వారా నీటిని విడుదల చేయడం వంటి చర్యలు కళ్లకు కట్టినట్లు చూపించారు. కార్యక్రమంలో సీనియర్ మేనేజర్‌లు హరీష్, విజయ్‌కుమార్, కె.మురళి పాల్గొన్నారు.



ఎస్సీల అభ్యున్నతే సీఎం జగన్ లక్ష్యం

- పామర్రు ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు కైలే అనిల్‌కుమార్


పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

లబ్బీపేట(విజయవాడతూర్పు): రాష్ట్రంలో ఎస్సీల అభివృద్ధి, సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని వైఎస్సార్ సీపీ ఎస్సీసెల్ రాష్ట్ర అధ్యక్షుడు, పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. నగరంలోని తన కార్యాలయంలో గురువారం మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో(2022-23) తొలి ఆరు నెలల్లో దేశ వ్యాప్తంగా 11.8 లక్షల మంది ఎస్సీ విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు అందగా, అందులో సగానికి పైగా అంటే 6.15 లక్షల మంది విద్యార్థులు మన రాష్ట్రం నుంచి ఉండటం సాధారణ విషయం కాదన్నారు. ఇవి తాను చెబుతున్నవి కావని, స్వయంగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాలన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకూ దాదాపు రూ.50 వేల కోట్లు ఎస్సీలకు వివిధ పథకాల కింద నేరుగా ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ కళాశాలలను తలదన్నే రీతిలో ఎస్సీ గురుకులాలను తీర్చిదిద్దిందన్నారు.

కానూరులో యువకుడి ఆత్మహత్య

పెనమలూరు: కానూరులో ఓ యువకుడు గురువారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పెనమలూరు సీఐ ఆర్.గోవిందరాజు తెలిపిన వివరాల ప్రకారం శ్రీకాకుళం జిల్లా రణస్థలంకు చెందిన కె.అప్పలనరసయ్య (35) కానూరు సనత్‌నగర్‌లో కుటుంబ సభ్యులతో ఉంటున్నాడు. అతను తులసీనగర్‌లో బార్బర్‌షాపులో పని చేస్తాడు. అతని భార్య రామలక్ష్మి పిల్లలతో సంక్రాంతి పండుగకు ఊరు వెళ్లింది. ఈ నేపథ్యంలో భర్త అప్పలనరసయ్య గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో సీలింగ్ ఫ్యాన్‌కు చున్నీతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భార్యభర్తలకు మనస్పర్థలు ఉన్నాయని పోలీసులు తెలిపారు. ఘటనపై మృతుడి సోదరుడు పైడిరాజు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.

భూహక్కు పత్రాల పంపిణీకి చర్యలు తీసుకోండి

కృష్ణాజిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా

చిలకలపూడి(మచిలీపట్నం): జిల్లాలో రీ-సర్వే పూర్తయిన గ్రామాల్లో భూహక్కు పత్రాల పంపిణీకి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా అధికారులను ఆదేశించారు. అమరావతి సచివాలయం నుంచి రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో గురువారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రీ-సర్వే, భూహక్కు పత్రాల పంపిణీ, స్పందన, గడప గడపకు మన ప్రభుత్వం పనులు, ఈ-క్రాప్ నమోదు తదితర అంశాలపై ఆయన సమీక్షించారు. ఆయా అంశాలకు సంబంధించిన జిల్లా ప్రగతిని కలెక్టర్ వివరించారు. అనంతరం కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ భూహక్కు పత్రాల ముద్రణలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భూ యజమానులకు హక్కు పత్రాల పంపిణీకి స్థానిక శాసనసభ్యులతో చర్చించి పంపిణీ చేయాలన్నారు. జగనన్న లేఅవుట్లకు విద్యుత్, నీటిసరఫరా అందించాలన్నారు. కరగ్రహారం లేఅవుట్‌లో మెరక పనులు సాగుతున్నాయని, పైప్‌లైన్ ఏర్పాటు చేసి నీటి సదుపాయం కల్పించాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. గృహనిర్మాణాల నిమిత్తం లబ్ధిదారులకు రుణాల మంజూరు చేయించే ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. ఆయా శాఖలకు వచ్చిన స్పందన అర్జీలను సకాలంలో పరిష్కరించి అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. అనంతరం కలెక్టర్ యోగి వేమన జయంతి సందర్భంగా కాన్ఫరెన్స్ హాలులో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జేసీ అపరాజితసింగ్, డీఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, డ్వామా పీడీ జీవీ సూర్యనారాయణ, ఏడీ సర్వే గోపాలరాజా, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ సత్యనారాయణ, సాంఘిక సంక్షేమశాఖ డీడీ కె సరస్వతి, గిరిజన సంక్షేమశాఖాధికారి ఫణిదూర్జటి, డీఈవో తాహెరాసుల్తానా, డీసీవో ఫణికుమార్ తదితరులు ఉన్నారు.


వేమన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా

ఆధార్ అప్‌డేట్‌కు ప్రత్యేకంగా కేంద్రాలు

పెడన: ఆధార్ అప్ డేట్ చేసుకునేందుకు ప్రత్యేకంగా ఆధార్ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వార్డు, గ్రామ సచివాలయాల ఇన్‌చార్జి కేఎస్ఎస్ సుబ్బారావు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 57 గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆధార్ నమోదు ప్రక్రియ జరుగుతుందన్నారు. ఈ నెల 19 నుంచి 24 వరకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.

గుడివాడ డివిజన్‌లో...

బాపులపాడు మండలం బొమ్ములూరు, ఎ.సీతారామపురం, కె.సీతారామపురం, పెరికీడు, గన్నవరం మండలం చిక్కవరం, అల్లాపురం, గన్నవరం-4, గన్నవరం-1, వీరపనేనిగూడెం, అజ్జంపూడి, గుడివాడ మండలం కలవపూడి అగ్రహారం, పెద్దవీధి, గౌరీశంకరపురం, నందివాడ మండలం జగన్నాధపురం, పెదపారుపూడి మండలం పెదపారుపూడి-1, గుడ్లవల్లేరు మండలం గుడ్లవల్లేరు-2, గుడివాడ అర్బన్ బేతవోలు-1, బాపూజీనగర్-01, ఉంగుటూరు మండలం ఉంగుటూరు గ్రామ, వార్డు సచివాలయాలు.

మచిలీపట్నం డివిజన్‌లో...

గూడూరు మండలం మల్లవోలు-1, గూడూరు-1, కంకటావ, పెడన అర్బన్ బ్రహ్మపురం, కానూర్ నగర్ వీవర్స్ కాలనీ, పెడన మండలం కొంకేపూడి, కోడూరు మండలం కోడూరు-2, మచిలీపట్నం మండలం గుండుపాలెం, కానూరు, చల్లపల్లి మండలం ఆముదాలలంక, నడకుదురు, లక్ష్మీపురం-3, బంటుమిల్లి మండలం ముంజులూరు, బంటుమిల్లి-1, 2, సాతులూరు, ఆముదాలపల్లి, నాగాయలంక మండలం నాగాయలంక-1, అవనిగడ్డ మండలం అవనిగడ్డ-1, ఘంటసాల మండలం దేవరకోట, మోపిదేవి మండలం మోపిదేవి-2లలో ఆధార్ నమోదు సెంటర్లు ఉన్నాయన్నారు.

ఉయ్యూరు డివిజన్ పరిధిలో...

కంకిపాడు మండలం నెప్పల్లి, కంకిపాడు-1, మద్దూరు, పునాదిపాడు-2, మొవ్వ మండలం మొవ్వ-1, పామర్రు మండలం నిమ్మకూరు, పమిడిముక్కల మండలం అల్లింకిపాలెం, ఐనపూరు, వీరంకి, పెనుమలూరు మండలం పెనమలూరు-1, తోట్లవల్లూరు మండలం దేవరపల్లి, ఉయ్యూరు మండలం కడవకొల్లు, గాంధీసదన్, మూసాస్ట్రీట్-2, వైఎస్సార్ తాడిగడప మండలం తాడిగడప-4, పోరంకి-5, కానూరు-5 గ్రామ, వార్డు సచివాలయాలు.

అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

రూ.25లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.25లక్షల విలువ చేసే 672 గ్రాముల బంగారం, 11.842 కేజీల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారిలో విజయనగరానికి చెందిన వంతరం శివకిషోర్, విశాఖపట్టణానికి చెందిన బలివాడ రమేష్ ఉన్నారు. వన్‌టౌన్ సీసీఎస్ పోలీసు స్టేషన్ ఆవరణలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలను క్రైం ఏడీసీపీ వెంకటరత్నం వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయవాడ గవర్నర్ పేట గోపాల్ రెడ్డి రోడ్డులోని ఓ ఇంటిలో ఈనెల 14న తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగతనం జరిగింది. దీనిపై పోలీసులు బృందాలుగా ఏర్పడి దర్యాప్తు ప్రారంభించారు. సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు వంతరం శివకిషోర్, బలివాడ రమేష్‌లను నిందితులుగా గుర్తించారు. విజయనగరానికి చెందిన వంతరం శివకిషోర్, విశాఖపట్నానికి చెందిన బలివాడ రమేష్ వరుసకు బంధువులు. వీరిలో శివకిషోర్ గతంలో దొంగతనం కేసులో జైలుకు వెళ్లివచ్చాడు. రమేష్‌పై హత్య కేసు ఉంది. శివకిషోర్ ఈ నెలలో విశాఖపట్నం రైల్వే క్వార్టర్స్ ఏరియాలో రెండు దొంగతనాలు చేసి అక్కడ నుంచి విజయవాడకు వచ్చాడు. ఇక్కడ గవర్నర్ పేట గోపాల్ రెడ్డి రోడ్డు ఏరియాలో ఈనెల 13వ తేదీ అర్ధరాత్రి ఒంటి గంట ప్రాంతంలో ఇంటి గేటు తాళం పగలగొట్టి లోనికి ప్రవేశించాడు. బీరువాలోని బంగారం, వెండి వస్తువులను దొంగిలించి అక్కడ నుంచి వైజాగ్ వెళ్లిపోయాడు. తన సమీప బంధువైన బలివాడ రమేష్‌కు దొంగిలించి తెచ్చిన వస్తువులను విక్రయించాలని, అమ్మగా వచ్చిన డబ్బు పంచుకుందామని ఒప్పందం చేసుకున్నాడు. దీంతో రమేష్ ఆ వస్తువులు తీసుకుని రాజమండ్రిలో అమ్మేందుకు యత్నించగా, అక్కడ ఎవరూ కొనుగోలు చేయకపోవడంతో విజయవాడకు వచ్చాడు. దొంగిలించిన వస్తువులను విజయవాడ వన్‌టౌన్‌లో అమ్మేందుకు ప్రయత్నిస్తుండగా సీసీఎస్ పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి రూ.25 లక్షల విలువైన 672 గ్రాముల బంగారం, 11 కేజీల 842 గ్రాముల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు క్రైం ఏడీసీపీ వెంకటరత్నం తెలిపారు. ఈ కేసులో శివకిషోర్, బలివాడ రమేష్‌లను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. సమావేశంలో సీసీఎస్ ఏసీపీ చలసాని శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయ సేవల్లో ఉయ్యూరు ఫస్ట్

ఉయ్యూరు: సచివాలయ సేవల్లో జిల్లాలో ఉయ్యూరు ప్రథమంగా నిలిచింది. జనవరి 5 నుంచి 18వ తేదీ వరకూ జిల్లాలోని 25 మండలాలు, 5 మున్సిపాలిటీల పరిధిలో సచివాలయ సేవలపై ప్రగతి నివేదికను ఏపీ సేవ విడుదల చేసింది. జాబితాలో ఉయ్యూరు మండలంలోని 10 సచివాలయాల పరిధిలో 1529 సేవలను అందించి 153 శాతం సాధించి ప్రథమ స్థానం సాధించింది. రెండో స్థానంలో ఉన్న పెదపారుపూడి మండలం తొమ్మిది సచివాలయాల పరిధిలో 1051 సేవలను అందించి 117 శాతం సాధించింది. తోట్లవల్లూరు మండలం, ఉయ్యూరు మున్సిపాలిటీ 97 శాతం సరాసరితో మూడో స్థానంలో నిలిచాయి. గుడివాడ అర్బన్ 34 సచివాలయాల్లో 941 సేవలను అందించి 28 శాతం సరాసరితో జిల్లాలో ఆఖరి స్థానంలో నిలిచింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సరికొత్త ఆలోచనతో తీసుకొచ్చిన సచివాలయ వ్యవస్థ పల్లెలు, పట్టణాల్లో సత్ఫలితాలనిస్తున్నాయి. గత ప్రభుత్వంలో అందని సేవలు ఈ ప్రభుత్వ హయాంలో ఇంటి ముంగిటకే తీసుకొచ్చి మెరుగైన సేవలు సకాలంలో అందేలా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పనిచేస్తోంది. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, పాస్‌బుక్‌లు, భూముల సర్వే, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం, వివిధ రకాల పథకాల అర్జీలు, రేషన్‌కార్డులు, కరెంటు మీటర్లు, బిల్లులు, వివాహ ధ్రువీకరణపత్రాలు, వంటి ఎన్నో సేవలను ప్రజలు అధికంగా వినియోగించుకుంటున్నారు. మండల, జిల్లా కార్యాలయాల చుట్టూ తిరగకుండానే తమ ప్రాంతం, వార్డులో ఉన్న సచివాలయాల్లో అర్జీ దాఖలు చేస్తే నిర్ణీత గడువులోగా సచివాలయాలు సమస్యకు పరిష్కారం చూపుతున్నాయి.


ఉయ్యూరు మండలంలోని గండిగుంట సచివాలయం

కానిస్టేబుల్ పరీక్షకు ఏర్పాట్లు

పెనమలూరు: ఏపీ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీన జరగనున్న కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రిలిమ్స్ పరీక్షకు ఏర్పాట్లను డీఎస్పీ విజయ్‌పాల్, పెనమలూరు సీఐ గోవిందరాజు గురువారం పరిశీలించారు. మండల పరిధిలో కానిస్టేబుల్ పరీక్ష నిర్వహించటానికి ఏడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు పరిశీలించారు. కానూరులో వీఆర్ సిద్ధార్థ, పీవీపీ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీ, కేసీపీ సిద్ధార్థ పాఠశాల, సిద్ధార్థ న్యాయ కళాశాల, పంటకాలువ రోడ్డు రవీంద్రభారతి పాఠశాల, పోరంకి కృష్ణవేణి డిగ్రీ కాలేజీ, గంగూరు ధనేకుల ఇంజినీరింగ్ కాలేజీలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని డీఎస్పీ విజయ్‌పాల్ తెలిపారు. పరీక్ష నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. దాదాపు 5300 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తారన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఉంటుందని, 144 సెక్షన్ అమలు చేస్తామన్నారు.


కానూరులో కానిస్టేబుల్ పరీక్షకు ఏర్పాట్లు పరిశీలిస్తున్న డీఎస్పీ విజయ్‌పాల్, సీఐ గోవిందరాజు

కారు, బస్సు ఢీకొని ఒకరి మృతి

కృత్తివెన్ను(పెడన): 216 వ నంబరు జాతీయ రహదారిపై గరిశపూడి అండర్ టన్నెల్ వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. కృత్తివెన్ను ఎస్ఐ గణేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం మల్కిపురం మండలం కేసనపల్లికి చెందిన ఆడబాల వరప్రసాద్(55), వరలక్ష్మి విజయవాడ వైపు కారులో వెళ్తుండగా అండర్ టన్నెల్ సమీపంలో బంటుమిల్లి నుంచి నర్సాపురం వెళ్తున్న ఆర్టీసీ బస్సు, కారు ఎదురెదురుగా ఢీ కొన్నాయి. ఈ ఘటనలో కారు నుజ్జునుజ్జు కావడంతో ఘటనా స్థలంలోనే వరప్రసాద్ ప్రాణాలు కోల్పోయాడు. పోలీసులు అతి కష్టం మీద తీవ్ర గాయాలైన వరలక్ష్మిని బయటకు తీసి మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కారులో ఇరుక్కుపోయిన వరప్రసాద్ మృతదేహాన్ని బయటకు తీసేందుకు పోలీసులు రెండు గంటలపాటు శ్రమించారు. ప్రమాదంలో బస్సు ముందు భాగం ధ్వంసం అయింది. బస్సు కాలువ పక్కనే ఉన్న రెయిలింగ్‌ను ఢీ కొట్టి ఆగింది. ఆ సమయంలో బస్సులో 50 మంది ప్రయాణికులు ఉన్నారు. రెయిలింగ్ లేకపోతే బస్సు కాలువలోకి దూసుకుపోయి పెనుప్రమాదం జరిగి ఉండేదని ప్రత్యక్షసాక్షులు చెబుతున్నారు.


గరిశపూడి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నుజ్జునుజ్జు అయిన కారు

సాక్షి ఉద్యోగ అవకాశాలు

WANTED
ప్రముఖ జయహనుమాన్ ఏజన్సీలో పనిచేయుటకు స్త్రీ/పురుషులు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
70321 52555
98481 34789

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ప్రభుత్వ సిద్ధార్థ మెడికల్ కళాశాల, విజయవాడ

ఆర్.సి. నెం.4222/D6/SMC/VJA/2022 **నియామక ప్రకటన** తేది:19-01-2023

ప్రభుత్వ సిద్ధార్థ వైద్యకళాశాల, విజయవాడ నందు MRU యూనిట్‌లో పూర్తి కాని ఖాళీగా వున్న రీసెర్చ్ సైంటిస్ట్-1 (సైంటిస్ట్-బి)-01 కాంట్రాక్టు పద్ధతిన ఒక సంవత్సర కాలపరిమితికి దరఖాస్తులు పిలువబడమైనది. దరఖాస్తు ఫారం మరియు ఇతర వివరములు https://www.smcvja.in నందు తెలుపబడినది. అభ్యర్థులు దరఖాస్తు ఫారం https://www.smcvja.in నందు డౌన్‌లోడ్ చేసుకొనవలయును. దరఖాస్తులు తేది:20-01-2023 ఉదయం 10.30 ని॥ల నుండి 03-02-2023 సాయంత్రం 05.00 గం॥ల వరకు సిద్ధార్థ వైద్యకళాశాల నందు స్వీకరించబడును.

ప్రిన్సిపాల్
సిద్ధార్థ మెడికల్ కాలేజి, విజయవాడ

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION
■ శ్రీనివాస బిజినెస్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc. ✆ 99493 08940

REAL ESTATE
PLOT FOR SALE
■ ఫ్లాట్స్, విజయవాడ, బందర్‌రోడ్డు, పోరంకిలో 52 ఎకరాల మెగా గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో ఫ్లాట్స్, విల్లాస్ & ఇండిపెండెంట్ హౌసెస్ త్వరలో బుకింగ్స్ ఓపెన్ ✆ 93468 22484

ONLINE PLANS & APPROVELS
■ ఆన్‌లైన్‌లో CRDA / Corporation ఇండస్ట్రియల్ అన్ని రకముల ప్లాన్స్ గీసి అప్రూవల్ ఇప్పించబడును. వాస్తు చూడబడును. ✆ 93973 41745

SERVICES
GOLD FINANCE
■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ ✆ 99 12 72 1888
■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. సంప్ర : ✆ 96590 57777
■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999

గమనిక [illegible]

House for sale
మొగల్ రాజపురం, శివాలయం, కరెంట్ బావికి దగ్గర లో గ్రౌండు, ఫస్టు, సెకండు ఫ్లోర్లు గల 200 చ.గ.ల లోని 2600 చ.అ.ల బిల్టప్ ఏరియాగల పడమర ఫేస్ ఇండివిజవల్ హౌస్ అమ్మకానికి కలదు సంప్రదించండి:
ఫోన్స్: 9989360022, 9640868065

FUNCTION HALL
■ Hotel Kosala: మ్యారేజెస్, రిసెప్షన్స్, ఎంగేజ్‌మెంట్స్. పార్టీస్ & బర్త్‌డే సెలబ్రేషన్స్ కొరకు సరసమైన ధరలలో లభించును. January 20, 21, 22, 23, 24, 25, 28, 29 & 30, Februray 1, 3, 9, 10, 11, 12, 15, 16, 22, 23 24 25 & 26 ఏలూరు రోడ్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ప్రక్కన, అప్సర థియేటర్ దగ్గర, విజయవాడ. సంప్రదించండి ✆ 888 55 32877

HEALTH CARE
ఆయుర్వేదం
■ బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యం లేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర: 96030 55647, 79953 92747
ఆయుర్వేదాలయం
■ అన్ని రకముల మందులు, కీళ్ల నొప్పులు, ఉబ్బసం, చర్మ వ్యాధులు, ఫైల్స్, మధుమేహం, సెక్స్ సమస్యల ప్రభావవంతమైన ఫలితం, వాజీకరణం. సెల్: 77388 97455

WANTED
■ నూజివీడు పాలిటెక్నిక్ కాలేజీలో పని చేయుటకు నైట్ వాచ్‌మెన్, కారు డ్రైవరు కావలెను. సంప్ర : ✆ 92474 63850
■ VJAలో/నూజివీడు వద్ద గల పట్టిగుడిపాడులో పనిచేయుటకు మేల్ సెక్యూరిటీ గార్డులు, అనుభవం గల SO కావలెను. మంచి జీతం + PF + ESI. Q:10th-Inter. Age: 23-45Y. ✆ 94412 39336
■ విజయవాడలోని ఇంటీరియల్ ఆఫీసునందు 2 వీలర్ వున్న మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ మరియు కంప్యూటర్ పరిజ్ఞానం వున్న లేడీ రిసెప్షనిస్టు కావలెను ✆ 81432 52510, 89777 88166
■ ల్యాబ్ టెక్నీషియన్ కావలెను. విక్రమ్ గ్యాస్ట్రో ఎంటరాలజీ & సర్జరీ హాస్పిటల్ (నాన్-కోవిడ్) పంటకాలువ రోడ్డు, పటమట, VJA ✆ 88855 61231
■ VJA, వన్‌టౌన్, తారాపేట, ప్రముఖ బిస్కట్ స్పేర్స్ షాపులో పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కావలెను. జీతం: 15,000/- ✆ 2424320, 93999 79089
■ శ్రీరామ్ ఫైనాన్స్ లి., ఇబ్రహీంపట్నం, కంచికచర్ల, నందిగామ, జగ్గయ్యపేట, తిరువూరు, మైలవరం బ్రాంచ్‌ల నందు పనిచేయుటకు మార్కెటింగ్ & రికవరీ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: డిగ్రీ, VTPS రోడ్, పోలీస్ స్టేషన్ ఎదురు, ఇబ్రహీంపట్నం ✆ 75697 77898, 87907 04221
■ పొలం దగ్గర కాపలా ఉండుటకు: భార్యా భర్తలు కావలెను. మచిలీపట్నం చుట్టుప్రక్కల వారు సంప్రదించగలరు. వివరాలకు ✆ 92467 60655
■ స్త్రీ/పు టైలర్స్, కంప్యూటర్ టెలీకాలర్స్, సెక్షన్ మేనేజర్స్, డిగ్రీ, ఆపైన చదివిన వారు కావలెను. రోహిణీ, VJA-3 ✆ 94401 57931, 94904 16355
■ ప్రముఖ సంస్థలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ప్రదేశం: గంగూరు, ఆటోనగర్, గుణదల, 12 గం. డ్యూటీ, మంచి జీతం + ఇన్సెంటివ్స్, వ: Below 50yrs. వసతిసదుపాయం. 94925 68685
■ VJAలో ప్రముఖ ఆటోమొబైల్ షాపు నందు సేల్స్‌మెన్స్, హెల్పర్స్, గోడౌన్ స్టాఫ్ కావలెను. సంప్ర॥ మనోజ్ ఆటోమొబైల్స్, గవర్నర్‌పేట, విజయవాడ. ✆ 90007 78748, 63021 29299
■ మచిలీపట్నంలోని ప్రముఖ చిల్డ్రన్స్ హాస్పిటల్ నందు పని చేయుటకు అనుభవం గల ANM, GNM & ఇంటర్ చదివిన నర్స్‌లు కావలెను. ✆ 08672 - 221528
■ EDU-9 ఆఫీసులో పనిచేయుటకు లేడీ టెలీకాలర్స్ కావలెను. Qul: Degree / Diploma / B.Tech / MBA for Experience. ✆ 799 555 9901
■ పార్ట్‌టైమ్ మరియు ఫుల్ టైమ్ జాబ్ చేయడం ద్వారా రోజుకు రూ. 2,000 to 5,000/- వరకు సంపాదించవచ్చు. ఎవరైనా చేరవచ్చు. No Hidden Charges. Any one can join ✆ 94412 36184
■ సెయింట్ థామస్ E.M. హైస్కూల్, చిట్టినగర్, 1 టౌన్, విజయవాడ. LGK to 10th Class వరకు అన్ని సబ్జెక్టులు బోధించుటకు టీచర్లు కావలెను. ✆ 98853 77263
■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15 వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586
■ వరంగల్, హన్మకొండలోని టిఫిన్ సెంటర్లో పనిచేయుటకు అనుభవజ్ఞులైన మాస్టర్ కావలెను. ఉచిత వసతి కలదు. సంప్ర॥ సెల్: 8008255152
■ మా సంస్థ నందు Delevery Executive గా వర్క్ చేయుటకు ఆసక్తి గల అభ్యర్థులు కావలెను. ఆదాయం రోజుకు 1500 + ఆపైన. Cont: 70751 11363, 93464 57282
■ RBL Credit Cards Autho.. Agency నందు పని చేయుటకు DRA Pass అయిన Recovery Executives కావలెను. జీతం+ ఇన్సెంటివ్ 16 వేలు. సంప్ర: 89858 33442, 89856 96117
■ విశ్రాంతి ఉద్యోగులు, వ్యాపారస్తులు & గృహిణులకు శుభవార్త! విజయవాడలోని ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థతో కలిసి పనిచేయుటకు డిగ్రీ పాస్ అయి 30 సం॥పైబడినవారు సంప్ర॥ 8008179882
■ విజయవాడలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ వారికి మార్కెటింగ్ మేనేజర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. రిటైర్డ్ ఉద్యోగస్తులు, టీచర్స్, ఇన్సూరెన్స్ ఏజెంట్స్‌కు ప్రాధాన్యత మంచి హోదా+కమీషన్+ ఇన్సెంటివ్స్. 9966666034
■ ప్రముఖ ఆగ్రో సంస్థ నందు ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్ జాబ్ చేయుటకు స్త్రీలు కావలెను. జీతం: 18,000/- జెన్యూన్ జాబ్ గ్యారంటీ మొబైల్ ఫ్రీ. స్త్రీలకు ప్రత్యేకంగా. 9515855341
■ Wanted Field Executives to work in Banking sector. Good Salary + Incentive + Petrol Allowance. Contact time : 10 am to 6 pm. Ph : 79013 33864, 75691 52824
■ Vij శ్రీనిధి హోంకేర్ నందు పనికి ఆయాలు, వార్డు బాయ్స్, నర్సులు బేబీకేర్, ఇంటి/వంట పనికి స్త్రీ / పు॥లు కావలెను, జీతం : 13-50K, రూం+మీల్స్, ఫోన్:9515019926, 7989776351
■ Wanted Experienced Godown Incharge & Packing boys for Medical Agencies Srinivasa drugs Bhavanipuram. Ph : 8712726766
■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం, జీ. 18K. ఏజెంట్ కమీషన్ 3K. ఫోన్ : 9640259988, 9640198899

సాక్షి దినపత్రికలో ప్రకటనలకై మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి
విజయవాడ వెస్ట్ భవానీపురం విజయవాడ టౌన్ 7995092112
విజయవాడ సెంట్రల్ గాంధీనగర్, ఎస్.ఎన్. పురం, జీసెంట్‌రోడ్, సూర్యారావుపేట 9505507329
విజయవాడ ఈస్ట్ 7995092113
ఉయ్యూరు, కంకిపాడు 9010577706
గన్నవరం 9010210382
ఎన్టీఆర్ జిల్లా + కృష్ణాజిల్లా నాలుగు లైన్లు రూ. 600/- ప్రతి అదనపు లైను రూ. 150/- + 5% GST

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) Syndicate
ప్రాంతీయ కార్యాలయం విజయవాడ-520003. | **బంగారు ఆభరణముల వేలం ప్రకటన**

[illegible] తేది. 25-01-2023, బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు [illegible]

క్ర.సం.	ఖాతా నెంబరు	ఖాతాదారుని పేరు	లోను తేది
విజయవాడ గాంధీనగర్ బ్రాంచ్ (0891), కృష్ణా జిల్లా. ఫోన్: 8331015680			
1	[illegible]	[illegible]	02-11-2020
మచిలీపట్నం బ్రాంచ్ (0803), కృష్ణా జిల్లా. ఫోన్: 8331015682			
2	[illegible]	[illegible]	28-02-2022
3	[illegible]	[illegible]	31-05-2022
4	[illegible]	[illegible]	29-12-2020
ఉంగుటూరు బ్రాంచ్ (1530), కృష్ణా జిల్లా. ఫోన్: 8331015688			
5	[illegible]	[illegible]	29-10-2022
విజయవాడ ఎమ్‌పీఎఫ్ బ్రాంచ్ (2425), కృష్ణా జిల్లా. ఫోన్: 8331015691			
6	[illegible]	[illegible]	29-09-2022
విజయవాడ భవానీపురం బ్రాంచ్ (2956), కృష్ణా జిల్లా. ఫోన్: 8331015693			
7	[illegible]	[illegible]	01-12-2021
8	[illegible]	[illegible]	31-05-2022
ఇందుపల్లి బ్రాంచ్ (3999), కృష్ణా జిల్లా. ఫోన్: 8331015697			
9	[illegible]	[illegible]	28-09-2021
విజయవాడ నాగార్జుననగర్ బ్రాంచ్ (6080). ఫోన్: 8333813827			
10	[illegible]	[illegible]	07-10-2022
11	[illegible]	[illegible]	21-11-2019
12	[illegible]	[illegible]	09-07-2019
13	[illegible]	[illegible]	19-02-2022
14	[illegible]	[illegible]	30-11-2020
15	[illegible]	[illegible]	09-03-2022
16	[illegible]	[illegible]	08-02-2021
గన్నవరం బ్రాంచ్ (5082), కృష్ణా జిల్లా. ఫోన్: 8333813807			
17	[illegible]	[illegible]	30-09-2020
18	[illegible]	[illegible]	09-03-2022
19	[illegible]	[illegible]	20-09-2022
మైలవరం బ్రాంచ్ (6302), కృష్ణా జిల్లా. ఫోన్: 8331018962			
20	[illegible]	[illegible]	21-09-2021
21	[illegible]	[illegible]	16-03-2022
విజయవాడ మెయిన్ రోడ్డు బ్రాంచ్ (13340), కృష్ణా జిల్లా. ఫోన్: 9440905155			
22	[illegible]	[illegible]	24-11-2021
విజయవాడ బకింగ్‌హామ్‌పేట బ్రాంచ్ (13341), కృష్ణా జిల్లా. ఫోన్: 9440905153			
23	[illegible]	[illegible]	21-09-2022
విస్సన్నపేట బ్రాంచ్ (13346), కృష్ణా జిల్లా. ఫోన్: 9440905148			
24	[illegible]	[illegible]	06-04-2022
భావదేవరపల్లి బ్రాంచ్ (13352), కృష్ణా జిల్లా. ఫోన్: 9440905106			
25	[illegible]	[illegible]	28-04-2022
26	[illegible]	[illegible]	07-04-2022
27	[illegible]	[illegible]	19-03-2022
28	[illegible]	[illegible]	23-06-2021
29	[illegible]	[illegible]	07-01-2022
తెల్లదేవరపల్లి బ్రాంచ్ (13356), కృష్ణా జిల్లా. ఫోన్: 9440905142			
30	[illegible]	[illegible]	13-06-2022
31	[illegible]	[illegible]	09-12-2020
[illegible] బ్రాంచ్ (13359), కృష్ణా జిల్లా. ఫోన్: 9440905110			
32	[illegible]	[illegible]	27-12-2022
[illegible] బ్రాంచ్ (13361), కృష్ణా జిల్లా. ఫోన్: 9440905147			
33	[illegible]	[illegible]	21-08-2019
34	[illegible]	[illegible]	05-10-2021
[illegible] బ్రాంచ్ (13362), కృష్ణా జిల్లా. ఫోన్: 9440905150			
35	[illegible]	[illegible]	01-07-2022
36	[illegible]	[illegible]	11-08-2020
37	[illegible]	[illegible]	21-04-2021
38	[illegible]	[illegible]	01-04-2021
39	[illegible]	[illegible]	24-01-2022
40	[illegible]	[illegible]	30-06-2021
ఉయ్యూరు-II బ్రాంచ్ (13741), కృష్ణా జిల్లా. ఫోన్: 8331015769			
41	[illegible]	[illegible]	11-11-2021
42	[illegible]	[illegible]	20-12-2018
43	[illegible]	[illegible]	12-08-2020
44	[illegible]	[illegible]	10-12-2019
నర్సాపురం బ్రాంచ్ (13743), కృష్ణా జిల్లా. ఫోన్: 9440127457			
45	[illegible]	[illegible]	08-11-2018
46	[illegible]	[illegible]	12-06-2018
47	[illegible]	[illegible]	05-11-2020
48	[illegible]	[illegible]	29-08-2021
49	[illegible]	[illegible]	03-04-2020
50	[illegible]	[illegible]	18-08-2021
51	[illegible]	[illegible]	25-06-2020
52	[illegible]	[illegible]	30-08-2022
53	[illegible]	[illegible]	27-02-2020
54	[illegible]	[illegible]	15-03-2022
పురుషోత్తపట్నం బ్రాంచ్ (13752), కృష్ణా జిల్లా. ఫోన్: 8333047103			
55	[illegible]	[illegible]	10-08-2020
56	[illegible]	[illegible]	10-04-2020
57	[illegible]	[illegible]	20-10-2022
58	[illegible]	[illegible]	25-08-2022
59	[illegible]	[illegible]	25-04-2020
60	[illegible]	[illegible]	01-08-2022
61	[illegible]	[illegible]	23-07-2022
62	[illegible]	[illegible]	30-11-2021
గుంటుపల్లి బ్రాంచ్ (13753), కృష్ణా జిల్లా. ఫోన్: 8333042104			
63	[illegible]	[illegible]	29-09-2020
విజయవాడ అజిత్‌సింగ్‌నగర్ బ్రాంచ్ (13757), కృష్ణా జిల్లా. ఫోన్: 8333047107			
64	[illegible]	[illegible]	06-10-2021
గుడ్లవల్లేరు బ్రాంచ్ (13759), కృష్ణా జిల్లా. ఫోన్: 9492180357			
65	[illegible]	[illegible]	13-11-2020
నందిగామ బ్రాంచ్ (13760), కృష్ణా జిల్లా. ఫోన్: 8333902854			
66	[illegible]	[illegible]	25-01-2022
మచిలీపట్నం రవీంద్రనాథ్ ఠాగూర్ రోడ్డు బ్రాంచ్ (13766), ఫోన్: 9491283457			
67	[illegible]	[illegible]	04-10-2019
68	[illegible]	[illegible]	03-02-2021

వేలం నియమనిబంధనలు: (1) [illegible] రూ. 10,000/- [illegible] (2) [illegible] (3) [illegible] (4) [illegible] (5) [illegible] (6) [illegible] (7) [illegible] (8) [illegible] తేది 25.01.2023 న [illegible] (9) [illegible]

తేది: 19-01-2023, ప్రదేశం: విజయవాడ

సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్